# డా. మన్నెమోనికృష్ణయ్య

వైస్ ప్రిన్సిపాల్, యునివర్సిటీ పి.జి కాలేజ్
అసిస్టెంట్ ప్రొఫెసర్ తెలుగు విభాగం,
పాలమూరు విశ్వవిద్యాలయం.

జననం:

తల్లిదండ్రులు : ఈశ్వరయ్య , లక్ష్మీదేవమ్మ

**విద్యాభ్యాసం** : ప్రాథమిక విద్య మైలారం గ్రామం, బల్మూర్ మండలం, హైస్కూల్ విద్య కొండనాగుల, మండలం బల్మూర్. డిగ్రీ శ్రీవేంకటేశ్వర ప్రభుత్వ ఓరియంటల్ కళాశాల పాలెం. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా. యం. ఏ, యం. ఫిల్, పిహెచ్. డి తెలుగు హైదారాబాదు సెంట్రల్ యూనివర్సిటిలో ఆచార్య బేతవోలు రామబ్రహ్మం గారి పర్యవేక్షణలో 'శ్రీనాథుని కావ్యాలపై' పరిశోధన పూర్తిచేశారు.

**ఉద్యోగం** : హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీలో పిహెచ్.డి తర్వాత మొట్టమొదట హైదరాబాదులో పేరుపొందిన AV కళాశాలలో 2007-2012 వరకు తెలుగు ఉపన్యాసకులుగా పనిచేశారు. ఆతర్వాత 2017 నుండి పాలమూరు విశ్వవిద్యాలయంలో సహాయాచార్యులుగా మరియు గద్వాల పి. జి సెంటర్ ప్రిన్సిపల్ గా మరియు ప్రస్తుతం యూనివర్సిటీ పి. జి కాలేజ్, పాలమూరు విశ్వవిద్యాలయం, తెలుగు శాఖ అధ్యక్షులుగా మరియు యునివర్సిటీ పి.జి కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహిస్తునారు.

**పరిశోధన పత్రసమర్పణలు** : వివిధ జాతీయ అంతర్జాతీయ స్థాయి సెమినార్లలో 40కి పైగా ఉత్తమపరిశోధనా పత్రాలు సమర్పణలుచేసి పరిశోధకుల, సాహితీవేత్తల, కవులందరిచే మన్ననలు పొందారు.

**పొందిన ఆవార్డులు** :

1. హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటి నుండి 2005లో ఉత్తమవిద్యావాలంటీర్ మరియు బెస్ట్ ట్యూటర్ ఆవార్డ్ పొందారు.
2. 2019సంవత్సరానికి గాను కర్ణాటక దళితబహుజన అకాడమివారు "అంబేత్కర్రత్న"ఆవార్డ్ తో సత్కరించారు.
3. 2020 సంవత్సరానికిగానుచెన్నూరు-మంచిర్యాలజిల్లారచయితలసంఘంవారు "కళాత్మ"బిరుదుతో సత్కరించింది.
4. 2021 సంవత్సరానికి గాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక శాఖవారు ప్రతిష్టాత్మక నంది పురస్కారంతో సత్కరించారు.
5. "ఉగాది విశిష్టసేవా పురస్కారం" ను గ్లోబల్ క్రియేటివ్ ఆర్ట్స్ అకాడమి అమెరికా, ఇండోకెనెడియన్ యూత్ కౌన్సిల్ కెనడా మరియు ఫీలయంత్రోపిక్ సొసైటీ ఆఫ్ ఇండియా అనే సంస్థల సంయుక్త అద్వర్యంలో అంతర్జాతీయస్థాయి పురస్కారం ప్రకటించారు.